ఖైదీలకు ఉచిత న్యాయసేవలు

కంది సెంట్రల్ జైల్‌లో ఖైదీలకు వడ్డించే భోజనాన్ని పరిశీలిస్తున్న జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి రమేశ్

కంది, ఫిబ్రవరి 3 : శిక్షను అనుభవిస్తూ న్యాయవాదులను నియమించుకోలేని ఖైదీలకు ఉచిత న్యాయ సేవలు అందిస్తామని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి బి. రమేశ్ పేర్కొన్నారు. సోమవారం కందిలోని సెంట్రల్ జైల్‌ను ఆయన తనిఖీ చేశారు. ఉచిత న్యాయ సేవలను వినియోగించుకోవాలని ఖైదీలకు సూచించారు. జైల్‌లో ఉన్న గదులు, వంటశాల, టాయిటెట్లు పరిశీలించారు. జైలులోని సదుపాయాలు, వడ్డించే భోజనాన్ని అడిగితెలుసుకున్నారు. కేసుల పరిష్కారానికి ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామని ఖైదీలకు తెలియజేశారు. ఖైదీలకు వడ్డించే భోజనాన్ని రుచి చూడటంతో పాటు స్టోర్ రూంలోని నిత్యవసర సరుకులు, లీగల్ ఎయిడ్ క్లినిక్‌ను పరిశీలించారు. తనిఖీలో ఆయన వెంట జైలు సిబ్బంది, న్యాయవాదులు ఉన్నారు.

పూర్వవిద్యార్థుల సమ్మేళనం

40 ఏండ్ల తర్వాత కలిసిన స్నేహితులు

లింగంపల్లి గురుకుల పాఠశాలలో పూర్వ విద్యార్థులు సమ్మేళనం

మునిపల్లి, ఫిబ్రవరి 3 : 40 ఏండ్ల తర్వాత పూర్వ విద్యార్థులు కలుసుకొని ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించుకున్న ఘటన మండలంలోని లింగంపల్లి గురుకుల పాఠశాలల్లో సోమవారం చోటుచేసుకుంది. 40 ఏండ్ల తర్వాత పూర్వ విద్యార్థులందరూ కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని లింగంపల్లి గురుకుల పాఠశాల పూర్వ విద్యార్థి, ప్రస్తుత సంగారెడ్డి ఆర్డీవో రవీందర్ రెడ్డి తెలిపారు. 1985-1988లో బ్యాచ్‌లో విద్యార్థులకు విద్యా బుద్ధులు నేర్పించి, నేడు ఉన్నత శిఖరాల్లో ఉండడానికి కారుకులైన గురువులకు పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని స్నేహితులు అంత కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని భావోద్వేగంతో ఆర్డీవో మాట్లాడిన తీరు పూర్వ విద్యార్థులచే కంటతాడి పెట్టించింది.

మూడు నెలలుగా జీతాలు లేక ఇబ్బందులు

ఎంపీడీవోకు వినతి పత్రాన్ని అందజేస్తున్న కార్మికులు

ఝరాసంగం, ఫిబ్రవరి 3 : మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో పనిచేస్తున్న కార్మికులు మూడు నెలలుగా జీతాలు రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. ఒకటో తేదీన జీతాలు ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు వేయడం లేదని ఆందోళన చేస్తూ సోమవారం ఎంపీడీవో సుధాకర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. తక్కువ జీతాలైన సమాయనికి రాకపోవడంతో అప్పులు చేస్తూ తీవ్ర ఇబ్బందులకు గరవుతున్నామన్నారు. దీంతో పాటు పెరుగుతున్న నిత్యవసర సరుకులకు అనుగుణంగా కార్మికులు కనీస వేతనం రూ. 26 వేలుగా నిర్ణయించి ఈఎస్ఐ, పీఎఫ్, ప్రమాద బీమాను ఇవ్వాలని పేర్కొన్నారు. మాచనూర్ గ్రామానికి చెందిన రైతు ఉపాధి హామీ పనులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న బిల్లులను చెల్లించడం లేదంటూ ఎపీవో, టీఏ, జేఈలపై చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోకు వినతి పత్రా న్ని అందజేశారు. ప్రజావాణి కార్యక్రమానికి గైర్హాజరైన అధికారుల విషయమై ఎంపీడీవోను వివరణ కోరగా, బాధ్యతలను విస్మరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఉన్నత అధికారులకు తెలియజేశామని సమాధానమిచ్చారు.

యువత నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలి

మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ డాక్టర్ కేఎస్ఎస్ రత్నప్రసాద్

సంగారెడ్డి కలెక్టరేట్, ఫిబ్రవరి 3 : యువత నైపుణ్యాభివృద్ధిని పెంపొందించుకోవాలని స్థా నిక తారా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కేఎస్ఎస్ రత్నప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో చైతన్య నైపుణ్యాల అభివృద్ధి అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ సదయ్య కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడి ఔదార్యం

గజ్వేల్, ఫిబ్రవరి 3: ప్రభుత్వ బాలుర ఎడ్యుకేషన్ హబ్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాల గజ్వేల్‌లో మంచినీటి సమస్యను తీర్చేందుకు అధికారులు ముందుకు రాకపోవడంతో టీచర్ పాలమాకుల ప్రవీణ్ కుమార్ సొంత ఖర్చులతో సోమవారం బోర్ వేయించారు. పాఠశాలకు వచ్చే మిషన్ భగీరథ నీళ్లు సరిపోకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న తరుణంలో డ్రైయింగ్ టీచర్ ప్రవీణ్‌కుమార్ బోర్ వేయిచడంతో పుష్కలంగా నీళ్లు రావడంతో ఆయన సంతోషం వ్యక్తం చేశారు. వేసవి దృష్ట్యా పాఠశాలలో నీటి ఎద్దడిని నివారించేందుకు బోర్ వేయించి తన ఔదర్యాన్ని చాటుకున్నాడు. ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు అభినందించారు.

ఆలయ నిర్మాణానికి భూమి పూజ

అయ్యప్ప ఆలయం భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న దాతలు, భక్తులు

కోహెడ, ఫిబ్రవరి 3 : మండల కేంద్రంలోని ఊరగుట్టపై దాతల సాయం రూ. 2 కోట్లతో నిర్మించనున్న అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి సోమవారం ఘనంగా భూమిపూజ చేశారు. చిన్నజియర్ స్వామి శిష్యుడు శేషం నవీన్ కుమార్ భక్తి శ్రద్ధలతో భూమి పూజ నిర్వహించారు. ఆలయ నిర్మాణం ఘనంగా జరుగాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో పేర్యాల రవీందర్ రావు, పేర్యాల దేవేందర్‌రావు, దొమ్మాట జగన్‌రెడ్డి, గొరిట్యాల వేణు, డాక్టర్ బద్దం తిరుపతిరెడ్డి, డాక్టర్ ఎమ్ ఇంద్రసేనారెడ్డి, పేర్యాల సుధాకర్‌రావు, నీల ప్రభులింగమూర్తి, గొరిట్యాల వెంకట కిషన్, ఖమ్మం రమేశ్, గంగం సంతోష్‌రెడ్డి, ఖమ్మం వెంకటేశం, పొన్నాల లక్ష్మణ్, మ్యాకల సురేందర్‌రెడ్డి, ముంజ మల్లికార్జున్, తిప్పారపు నాగరాజు, గుగ్గిళ్ల శ్రీనివాస్, బండ జగన్ పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో ఆరోగ్యం

కోహీర్, ఫిబ్రవరి 3 : ప్రతి ఒక్కరూ చిరుధాన్యాలను ఆహారంగా తీసుకోవాలని డీడీఎస్ ప్రతినిధి వినయ్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని గొటిగార్‌పల్లిలో డీడీఎస్ ఆధ్వర్యంలో పాత పంటల జాతరను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తైదలు, సజ్జలు, జొన్న, తదితర చిరుధాన్యాల పంటలను సాగు చేయాలని సూచించారు. డీడీఎస్, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త శైలజ మాట్లాడుతూ రసాయన ఎరువుల వాడకాన్ని మానుకోవాలని సూచించారు. సేంద్రియ ఎరువులను తయారు చేసి పంటలను పండిస్తే ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ సందర్భంగా ఎడ్లబండ్లకు పూజలు నిర్వహించి పాతపంటల జాతరను ప్రారంభిచారు. కార్యక్రమంలో చుక్కమ్మ, సుమిత్రబాయి, బిచ్చప్ప, మంజుల, విజయలక్ష్మి, నర్సమ్మ, శ్రీలయ, సంపత్, ప్రహ్లాద్, నర్సింహులు, బాలయ్య, తదితరులు ఉన్నారు.

గొటిగార్‌పల్లిలో చిరుధాన్యాలపై అవగాహన కల్పిస్తున్న డీడీఎస్ ప్రతినిధి వినయ్ కుమార్

భక్తులతో కిక్కిరిసిన 'పంచవటీ క్షేత్రం'

రాఘవపూర్ సిద్ధి సరస్వతీదేవి పంచవటీ క్షేత్రానికి బోనాలతో ఊరేగింపుగా తరలివస్తున్న మహిళలు

జహీరాబాద్, ఫిబ్రవరి 3 : సంగారెడ్డి జిల్లా న్యాల్‌కల్ మండలంలోని రాఘవపూర్ సిద్ధి సరస్వతీదేవి పంచవటీ క్షేత్రం భక్త'జన' సంద్రమైంది. సోమవారం వసంత పంచమిని పురస్కరించుకుని క్షేత్ర పీఠాధిపతి, సకలమాత స్థాపితుడు సద్గురు కాశీనాథ్ బాబా ఆధ్వర్యంలో వేదపండితులు అమ్మవారికి అభిషేకం, కుంకుమార్చన, సరస్వతీ యాగం, హారతి తదితర పూజలను ఘనంగా చేశారు. జిల్లా నుంచే కాకుండా కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాలను నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. పవిత్రమైన మంజీర నదిలో పుణ్యాస్నానాలు అచరించిన అనంతరం ప్రత్యేక బ్యారికేడ్లల గుండా వెళ్లి గంగామాత, సరస్వతీ అమ్మవారితో పాటు సాయిబాబా, సూర్యభగవాన్ ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసి దర్శించుకున్నారు.

అమ్మవారికి హారతి ఇస్తున్న వేదపండితులు

భక్తుల పాదయాత్ర

వసంత పంచమిని పురస్కరించుకొని రాయికోడ్ మండలంలోని సింగితం గ్రామం నుంచి సోమవారం భక్తులు పాదయాత్ర, పల్లకీ సేవను న్యాల్‌కల్ మండలంలోని రాఘవపూర్‌లో ఉన్న పంచావటి పుణ్యక్షేత్రం వరకు తరలించారు. పాదయాత్రను భజన కీర్తలను చేస్తూ తరలించడంతో ప్రతి గ్రామంలో ఘనంగా స్వాగతం పలుకుతున్నారు. ఈ కార్యక్రమంలో భక్తుల బృందం సభ్యులు నాగేంద్రచారి, రాజుకుమార్‌చారి, అనిల్‌చారి పాల్గొన్నారు.

-రాయికోడ్, ఫిబ్రవరి 3

మోసాలకు పాల్పడుతున్న జ్యువెలర్స్ యజమానిపై కేసు

జహీరాబాద్, ఫిబ్రవరి 3 : బంగారం అభరణాల తయారీ కోసం కష్టమర్ల డబ్బులు తీసుకుని మోసానికి పాల్పడిన జ్యువెలర్స్ షాపు యజమాని, అతడి ఇద్దరు కుమారులను అరెస్టు చేసినట్టు జహీరాబాద్ పట్టణ ఎస్సై కాశీనాథ్ తెలిపారు. సోమవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిందితుల వివరాలను వెల్లడించారు. జహీరాబాద్ పట్టణంలోని హనుమాన్ మందిరం రోడ్డు మార్గంలో ఎస్ఎండీ జ్యువెలర్స్ అండ్ సిల్వర్ అండ్ గోల్డ్ వర్క్ షాపును వెలివలిశేఖ్ సముదాని బాషా అతడి ఇద్దరు కుమారులు కలిసి కొనసాగిస్తున్నారు. జహీరాబాద్ పట్టణంతో పాటు వివిధ ప్రాంతాలకు చెందిన కష్టమర్ల నుంచి బంగారం అభరణాలను తయారు చేసేందుకు అర్డర్ తీసుకొని వాటిని తయారు చేసి ఇస్తున్నారు. రెండేండ్లుగా సముదాని బాషా అతడి బావమరిది మహ్మద్‌ఖాన్ కష్టమర్ల నుంచి బంగారం వస్తువులను తయారీ కోసం తీసుకున్న డబ్బులను జల్సాలకు వాడుకున్నారు. బంగారం అభరణాలు అర్డర్ ఇచ్చిన కష్టమర్లను సకాలంలో ఇవ్వకపోవడంతో వారిపై ఒత్తిడి తీసుకొని రావడంతో జ్యువెలర్స్ షాపులను అమ్మి కొంత మందికి డబ్బులను తిరిగి చెల్లించారు. మరి కొంతమంది కష్టమర్లకు డబ్బులను చెల్లించకుండా ఎవవరికి చెప్పపెట్టకుండా వరంగల్‌కు కుటుంబ సభ్యులతో కలిసి పారిపోయారు. జహీరాబాద్ ప్రాంతంలోని బంగారం అభరణాల తయారీ ఇతర వస్తువుల కోసం కష్టమర్ల నుంచి దాదాపు రూ. 80 లక్షల వరకు డబ్బులు తీసుకున్నారు. సోమవారం ఇంటి సామగ్రి, వస్తువులను తీసుకెళ్లేందుకు జ్యువెలర్స్ యజమాని, అతడి ఇద్దరు కుమారులు కలిసి జహీరాబాద్‌కు వచ్చారు. జహీరాబాద్ డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పట్టణ సీఐ శివలింగం ఆధ్వర్యంలో ఎస్సై కాశీనాథ్ సిబ్బందితో వెళ్లి వారిని అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఇంకా బాధితులు ఎవరైనా ఉంటే పోలీస్‌స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై కాశీనాథ్ పేర్కొన్నారు.

పంచాయతీ కార్మికులకు కనీస వేతనం చెల్లించాలి

జహీరాబాద్ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో అధికారులకు వినతి పత్రాన్ని అందజేస్తున్న సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మహిపాల్

జహీరాబాద్, జనవరి 3 : పంచాయతీల్లో కార్మికులకు కనీస వేతనం రూ. 26 వేలు చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని జిల్లా సీఐటీయూ సహాయ కార్యదర్శి మహిపాల్ డిమాండ్ చేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం జహీరాబాద్ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో సంబంధిత అధికారులకు పంచాయతీ కార్మికులతో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్మికులు చాలీచాలని వేతనాలను కూడా సకాలంలో చెల్లించకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. నెలల తరబడి కార్మికులకు వేతనాలు చెల్లించకపోవడంతో కుటుంబాలను పోషించుకునేందుకు నానా అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే తగు చర్యలు తీసుకుని అసెంబ్లీ సమావేశాల్లో కార్మికులకు కనీస వేతనం రూ. 26 వేలు ఇతర సౌకర్యాలను కల్పించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ పంచాయతీ కార్మికుల సంఘం నాయకులు ఏసు, కృష్ణ, జయరాజ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీగా గెలిపించాలి

అందోల్, ఫిబ్రవరి 3 : కరీంనగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ఉద్యమ నేత అశోక్‌కుమార్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని టీపీటీఎఫ్ నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం జోగిపేటలో వారు మాట్లాడారు. కరీంనగర్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా టీఎస్‌యూటీఎఫ్ బలపరిచిన అభ్యర్థి అశోక్‌కుమార్‌ను గెలిపిస్తే విద్యా రంగంతో పాటు ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. కార్యక్రమంలో విశాలక్షి, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులోకి '108' సేవలు

సేవలను అందుబాటులోకి తీసుకవచ్చిన పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ మధుకర్

గుమ్మడిదల, ఫిబ్రవరి 3 : మండలంలోని కొన్ని నెలల తర్వాత 108 అంబులెన్స్ సేవలు అందుబాటులోని వచ్చాయి. మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మండల వైద్యాధికారి డాక్టర్ మధుకర్, ఎంపీహెచ్ ఈవో శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో సోమవారం నుంచి 108 అంబులెన్స్ సేవలు అందుబాటులోకి వచ్చాయని మండల వైద్యాధికారి తెలిపారు. ఇక నుంచి మండల ప్రజలు అత్యవసర సేవలకు 108 అంబులెన్స్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కాగా మండల పరిధిలో కొన్ని నెలల నుంచి 108 అంబులెన్స్ సేవలు లేక పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఈ సేవలకు అందుబాటులోకి తీసువచ్చిందని డాక్టర్ మధుకర్ తెలిపారు. వీరితో పాటు ఫార్మాసిస్ట్ శ్రీనివాస్, అంబులెన్స్ ఫైలట్ సీహెచ్. రాజు, ఈఎంటీటీ నవీన్ ఉన్నారు.

తనిఖీల్లో గంజాయి పట్టివేత

పటాన్‌చెరులో తనిఖీ చేస్తున్న ఎక్సైజ్‌శాఖ

పటాన్‌చెరు, ఫిబ్రవరి 3 : పటాన్‌చెరు పట్టణంలో, ఇస్నాపూర్‌లో నిర్వహించిన తనిఖీల్లో 250 గ్రాముల గంజాయిని ఎక్సైజ్‌శాఖ అధికారులు పట్టుకున్నారు. ఎక్సైజ్ శాఖ తెలిపిన కథనం ప్రకారం.. సోమవారం పటాన్‌చెరు పట్టణంలో నిర్వహించిన తనిఖీలో ద్విచక్రవాహనంపై గంజాయి తరలిస్తున్న ముదిరాజ్‌బస్తీలో నివసిస్తున్న నీరుడీ సాయికుమార్ (25) పట్టుబడ్డాడు. ఇస్నాపూర్‌లో నిర్వహించిన తనిఖీల్లో రేణుదేవి (34) అనే మహిళ వద్ద ఎండు గంజాయి లభ్యమైంది. రెండు చోట్ల 250 గ్రాముల గంజాయిని ఎక్సైజ్‌శాఖ స్వాధీనం చేసుకున్నది. ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకుని సంగారెడ్డి కోర్టులో హాజరు పర్చారు. కోర్టు నిందితులను రిమాండ్‌కు తరలించింది. ఈ తనిఖీల్లో ఎక్సైజ్ అధికారులు పరమేశ్వర్‌గౌడ్, ఎక్సైజ్ సిబ్బంది రాములు, ఎండీ అష్జల్, బీ సత్యనారాయణ, జీ నగేశ్, డీ గంగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

హైకోర్టు ఆదేశాలతోనే తెల్లాపూర్‌కు ఎస్‌టీపీ మంజూరు

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు దేవేందర్‌యాదవ్

రామచంద్రాపురం, ఫిబ్రవరి 3 : తెల్లాపూర్ వనం చెరువు వద్ద ఎస్‌టీపీని ఏర్పాటు చేయాలని గతంలోనే హైకోర్టు ఆర్డర్ ఇచ్చిందని, దానికి అనుగుణంగా అధికారులు ఎస్‌టీపీ ఏర్పాటుకు ప్రయత్నాలు చేస్తున్నారని తెల్లాపూర్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ అధ్యక్షుడు దేవేందర్‌యాదవ్ అన్నారు. సోమవారం ఆయన తెల్లాపూర్‌లో బీఆర్ఎస్ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చైర్‌పర్సన్ లలితాసోమిరెడ్డి తెల్లాపూర్‌లో వనం చెరువు కలుషితం కాకుండా ఉండేందుకు ఎస్‌టీపీని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని ఎదురించి హైకోర్ట్‌లో కేసు వేశారన్నారు. నాడు గ్రామ అభివృద్ధి కోసం చైర్‌పర్సన్ పదవికి రాజీనామా చేస్తే గ్రామ అవసరాల కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం 6ఎ కరాల ప్రభుత్వ భూమిని మంజూరు చేసిందని గుర్తుచేశారు. చెరువులో ఎస్‌టీపీ ఏర్పాటు కోసం కూడా హైకోర్టును 2021లో ఆశ్రయించారని, కోర్టు విచారణ చేసి 2023వరకు ఎస్‌టీపీని ఏర్పాటు చేయాలని ఆర్డర్ ఇచ్చిందని తెలిపారు. హైకోర్ట్ ఆర్డర్ మేరకు అధికారులు ఎస్‌టీపీ కోసం కార్యచరణ చేస్తున్నారని చెప్పారు. బీజేపీ నాయకులు జిల్లా ఎంపీ కృషితోనే ఎస్‌టీపీకి రూ.60 కోట్లు మంజూరు కావడం జరిగిందని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. బీఆర్ఎస్ నాయకులు బాబ్జీ, శ్రీకాంత్‌రెడ్డి, శ్రీపాల్‌రెడ్డి, సాగర్, నాగరాజు, శ్రీశైలం ఉన్నారు.

ఉద్యమకారుడికి ఘన నివాళి

మాజీ ఎమ్మెల్సీ సత్యనారాయణ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న వివిధ సంఘాల నాయకులు

సంగారెడ్డి కలెక్టరేట్, ఫిబ్రవరి 3 : తెలంగాణ ఉద్యమకారుడు, దివంగత మాజీ ఎమ్మెల్సీ ఆర్ సత్యనారాయణ చిత్ర పటానికి వివిధ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. సోమవారం స్థానిక గోకుల్ గార్డెన్స్‌లో సత్యనారాయణ దశదిన కర్మ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ప్రజా సంఘాల నాయకులు తెలంగాణ ఉద్యమంలో ఆయన పాత్ర గుర్తు చేశారు. జర్నలిస్టుగా సమాజానికి సేవలందించారని, రాజకీయ నాయకుడిగా ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బీరయ్య యాదవ్, టీపీటీఎఫ్ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు అశోక్ కుమార్, బహుజన సంఘాల నాయకులు కొండపురం జగన్, జైపాల్ నాయక్, రాజేందర్ నాయక్, గౌతంరెడ్డి, నర్సింహారెడ్డి, జిట రవి, దుర్గాప్రసాద్, అశోక్, కృష్ణమూర్తి, కెంపుల రాజు తదితర ఉద్యమకారులు పాల్గొన్నారు.

ఇబ్బందులు ఉంటే మా దృష్టికి తీసుకురావాలి

ఆశ్రమంలో వృద్ధులతో మాట్లాడుతున్న ఆర్డీవో రవీందర్ రెడ్డి

అమీన్‌పూర్, ఫిబ్రవరి 3 : వృద్ధులు ఏమైనా ఇబ్బందులు ఉంటే మా దృష్టికి తీసుకురావాలని సంగారెడ్డి ఆర్డీవో రవీందర్ రెడ్డి తెలిపారు. సోమవారం అమీన్‌పూర్ మండలంలోని దినెస్ట్ వృద్ధాశ్రమాన్ని పరిశీలించి మాట్లాడారు. ఆర్డీవో వెంట జిల్లా సంక్షేమ అధికారి లలితకుమారి, అమీన్‌పూర్ తహసీల్దార్ రాధ, ఆశ్రమ నిర్వాహకులు ఎం.అరుణ, వంశీకృష్ణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గన్‌మెన్ మృతి

పటాన్‌చెరు, ఫిబ్రవరి 3 : రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్ మృతి చెందిన సంఘటన బీడీఎల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. బీడీఎల్ సీఐ స్వామిగౌడ్ తెలిపిన కథనం ప్రకారం.. రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలం బుల్కాపూర్ గ్రామానికి చెందిన ముత్తంగి శ్రీనివాస్ (28) ఏఆర్ కానిస్టేబుల్. చేవెళ్ల ఎమ్మెల్యేకు గన్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఆదివారం రాత్రి కొండకల్ నుంచి వెలిమెల వస్తున్న క్రమంలో వెలివెల తండా శివారులో అడవిపంది ఎదురుగా వేగంగా వచ్చి ఢీ కొనడంతో ద్విచక్ర వాహనం పైనుంచి కిందపడ్డాడు. దీంతో తీవ్రగాయాలతో ఘటనా స్థలంలోనే మృతి చెందాడు. ఈ మేరకు బీడీఎల్ పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి శ్రీనివాస్ మృతదేహాన్ని పటాన్‌చెరు ఏరియా దవాఖానకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

మల్లన్న ఆలయ నిర్మాణానికి రూ. లక్ష విరాళం

పటాన్‌చెరు, ఫిబ్రవరి 3 : క్యాసారంలో నూతనంగా నిర్మిస్తున్న భ్రమరాంబ మల్లికార్జునస్వామి ఆలయ నిర్మాణానికి రూ. లక్ష విరాళాన్ని పటాన్‌చెరు మాజీ ఎంపీపీ జీ. శ్రీశైలం అందజేశారు. సోమవారం పటాన్‌చెరు మండలం చిట్కుల్ గ్రామంలోని శ్రీశైలం నివాసంలో క్యాసారం గ్రామ మల్లన్న ఆలయ నిర్మాణ కమిటీ కలిశారు. ఈ సందర్భంగా శ్రీశైలానికి క్యాసారం గ్రామస్తుల తరపున కమిటీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపింది. ఈశ్వర్, సాయిగారి శ్రీనివాస్, దమ్మరి గారి రాంచెంద్రయ్య, మైలారం ప్రభాకర్, ఎస్ క్రిష్ణయ్య తదితరులు ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

అందోల్, ఫిబ్రవరి 3 : అందోల్ మండల పరిధిలోని అల్మాయిపేట్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా మంగళవారం మండలంలోని అల్మాయిపేట్, చందంపేట్, సాయిబాన్‌పేట్, సంగుపేట గ్రామాలకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ శ్రీనివాస్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటలకు వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు. 4 గంటల నుంచి సరఫరా యథా విధిగా కొనసాగుతుందని పేర్కొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

గడ్డపోతారం బల్దియా కమిషనర్ జైత్రంనాయక్‌ను కలిసిన స్థానిక నాయకులు

జిన్నారం, ఫిబ్రవరి 3 : ఇటీవల కొత్తగా ఏర్పాటైన గడ్డపోతారం మున్సిపాలిటీకి కొత్తగా బల్దియా కమిషనర్ జైత్రం నాయక్ బాధ్యతలు స్వీకరించిన విషయం తెలిసిందే. సోమవారం స్థానిక నాయకులు కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో ఉన్న సమస్యలను కమిషనర్‌కు వివరించారు. సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని కోరారు. కమిషనర్‌ను కలిసిన వారిలో సుదర్శన్, బజరంగ బాబురావు, అరుణ్ ఉన్నారు.

మాధవానికుంటలో చెత్త తొలిగింపు

జిన్నారం, ఫిబ్రవరి 3: బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని మాధవానికుంటలో మున్సిపల్ పారిశుధ్య కార్మికులతో చెత్తను తొలిగించారు. కొన్ని రోజులుగా మాధవానికుంటలో చెత్త పేరుకపోగా, నీరు పూర్తిగా కలుషితమవుతుంది. దీనిపై స్థానికులు మున్సిపాలిటీ కమిషనర్ మధుసూదన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా, వెంటనే స్పందించిన మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ సిబ్బందితో సోమవారం చెత్త చెదారాన్ని తొలిగింప చేశారు. మున్సిపల్ కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వీరితో పాటు శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ వినోద్‌కుమార్ ఉన్నారు.

తాగునీటి ఇబ్బందులకు చెక్

పీచెర్యాగడి తండాలో బోరు మోటర్‌ను ప్రారంభిస్తున్న ప్రసాద్‌రెడ్డి

కోహీర్, ఫిబ్రవరి 3 : మండలంలోని సజ్జాపూర్ గ్రామానికి చెందిన వ్యాపారవేత్త ప్రసాద్‌రెడ్డి సోమవారం పీచెర్యాగడి పాత తండా గిరిజనుల దాహార్తిని తీర్చారు. రూ.80 వేల వ్యయంతో బోరు బావిని తవ్వించి మోటరును బిగించారు. రెండు నెలలుగా తాగునీటి కోసం గిరిజనులు పడిన ఇబ్బందులను తొలిగించడంతో పూ లమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వినోద్ కుమార్ రాథోడ్, గిరిజనులు ఉన్నారు.